రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 303 శుక్రవారం 21-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-



# పెరిగిన గజగజ..
# జనం విలవిల

**8 ఏళ్ల తర్వాత తొలిసారి అత్యంత చల్లగా నవంబర్.. వచ్చే 2 రోజులు మరింత గజగజ!**



రాష్ట్రంలో దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి నవంబర్‌లో గరిష్ఠ చలి తీవ్రత కనిపిస్తుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిల కంటే భారీగా తగ్గిపోయాయి. ముఖ్యంగా కోమురంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు ఈసారి రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదు అయ్యింది.. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి నవంబర్‌లో గరిష్ఠ చలి తీవ్రత కనిపిస్తుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిల కంటే భారీగా తగ్గిపోయాయి. ముఖ్యంగా కోమురంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు ఈసారి రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదు అయ్యింది. వాతావరణ శాఖ ప్రకారం.. రాబోయే 48 గంటల్లో కూడా ఈ చలి కొనసాగే అవకాశం ఉంది. ఈసారి నమోదవుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2018 నవంబర్‌కాలం శీతలతకు సరితూగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వచ్చే రెండు రోజులు కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణంకంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని ముందస్తు హెచ్చరికలు వచ్చాయి. అసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సాంగారెడ్డి, మెదక్, కమారెడ్డి జిల్లాల్లో మరింత చలి ప్రభావం కొనసాగుతుందని వాతావరణశాఖ అంచనా. ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

2



## ఇకపై బోర్డర్‌లో
# నో మోర్ గేమ్స్..

- ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకునే యత్నం!
- ఆంధ్రా-ఒడిశా బోర్డర్..

షార్ట్‌కట్‌లో ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు..

గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్టులకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు.
ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.(వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. మంగళవారం (నవంబర్ 18) ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్టులు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారని.. అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా

మిగతా 2లో

## తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

- త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- కలెక్టర్లు, మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్
- ఇంగ్లీష్‌లో మాట్లాడే ప్రయత్నం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నందున తెలుగులో మాట్లాడాలని సూచన



2లో

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన
# నితీశ్ కుమార్... హాజరైన మోదీ, చంద్రబాబు

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

2లో





2లో

## ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి

- ఈ- కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతి
- మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ అనుమతి

## ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికకు
# ట్రంప్ ఆమోదం

- జెలెన్‌స్కీకి షాకిచ్చిన అమెరికా ఉక్రెయిన్, రష్యా శాంతి ప్రణాళికను ఆమోదించిన డొనాల్డ్ ట్రంప్
- ఈ ప్లాన్ రష్యాకు అనుకూలమా?



**అమెరికా :** ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించారు. మొత్తం 28 పాయింట్లతో ఈ ప్లాన్ సిద్ధమైంది. ఈ శాంతి ప్రణాళికలో రష్యాను అనుకూలంగా పలు డిమాండ్లను అమోదించాలని ఉక్రెయిన్ పై ట్రంప్ ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. అయితే తమకు ఈ ప్లాన్ అనుకూలంగా ఉండడంతో రష్యా ఇప్పటికే దీన్ని

మిగతా 2లో



2లో

## మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలేస్తున్నారు : రాష్ట్రపతి ముర్ము

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్న రాష్ట్రపతి- జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ముర్ము

## ఉగ్రవాదులకంటే వారే డేంజర్ - అది సాధారణ అంశం కాదు: సుప్రీంలో పోలీసులు

- ఉగ్రకేసుల్లో మేధావుల ప్రమేయం మరింత ప్రమాదకరమన్న ఢిల్లీ పోలీసులు



2

# పెరిగిన గజగజ.. జనం విలవిల

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

**కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల కన్నా తక్కువ :** రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

**రాష్ట్రం మొత్తం చలితో గజగజ :** కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి.

**ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**గాలిలో పెరిగిన తేమ శాతం :** అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసురుతోంది.

**భౌగోళిక పరిస్థితి వల్ల :** తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏటేటా పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

# ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి

**హైదరాబాద్ :** ఈ- కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిలిచ్చారు. ఆయనను ఏసీబీ విచారించేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో 4 సార్లు ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ ఈ విచారణ జరుపుతోంది. ఈ కేసులో కేటీఆర్ పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వలాంటూ గవర్నర్‌ను ఏసీబీ అనుమతి కోరింది. ఈ మేరకు గతంలోనే ఏసీబీ లేఖ రాసింది.

దానిని పరిశీలించిన గవర్నర్ తాజాగా కేటీఆర్ విచారణకు అనుమతి జారీ చేశారు. ఈ-కార్ రేసింగ్ కేసులో ఏసీబీ త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేయనుంది.

**వైదొలగడం వెనుక కారణాలపై ఆరా :** ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న ఒప్పందం కుదిరింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్ జెన్, పురపాలక శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్‌లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. తదుపరి ఏడాది 10 వ సీజన్ నుంచి ఏస్ నెక్ట్స్‌జెన్ అకస్మాత్తుగా తప్పుకుంది. దాంతో ప్రమోటర్‌గా హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)నే పోషించాలని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు.

**ఈ నిర్ణయంతోనే వివాదం :** ఈ నేపథ్యంలో 2023 అక్టోబరు 54.88 కోట్లను ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థకు హెచ్‌ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు ఈ మొత్తం వివాదానికి తెరలేపింది. హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థికశాఖ, ఆర్బీఐ అనుమతి లేకుండానే ఈ చెల్లింపులు జరిగాయి. వీటిలోనూ రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. ఈ మేరకు ఏసీబీ విచారణ జరిపింది.

**ఏ1గా కేటీఆర్ :** ఈ చెల్లింపులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏసీబీ గత ఏడాది డిసెంబర్‌లో విచారణ ప్రారంభించింది. రేసింగ్‌లో అవకతవకలపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇందులో ఏ1గా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చింది. ఇందులో కేటీఆర్‌ను ఏసీబీ ఇప్పటివరకు 2 సార్లు నోటీసులు జారీచేసి విచారించింది.

ఈ కేసులో మొదట్లో కీలకంగా ఉన్న ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ జనవరిలో విచారించింది. ఏస్ నెక్ట్స్‌జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్‌ను దర్యాప్తు అధికారులు సుమారు రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు.

ఈ కేసులో ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థనే రేసు నిర్వహించాల్సి ఉండగా కార్ రేస్‌కు సంబంధించి అనుమతులు పొందేందుకు సమర్పించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి వివరాలు గురించి ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

**చిల్లర రాజకీయాలన్న హరీశ్ రావు :** మరోవైపు ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని ఆయన ఆరోపించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని, ప్రతిపక్ష నేతలను వేధించడమే రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. స్థానికఎన్నికల్లో రాజకీయలబ్ధి కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికకు ట్రంప్ ఆమోదం

ఆమోదించింది. ఈ మేరకు ఓ ప్రముఖ అంతర్జాతీయ వార్తాపత్రిక కథనం ప్రచురించింది. అంతర్జాతీయ మీడియా కథనంలో ఏముందంటే? 2022 నుంచి అంటే మూడేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగించేందుకు 28 పాయింట్లతో ఒక శాంతి ప్రణాళికను సిద్ధం చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అమెరికా, రష్యా అధికారులు కలిసి సంయుక్తంగా రూపొందించిన ఈ ప్లాన్ లోని ఎక్కువ పాయింట్లు మాస్కోకు అనుకూలంగా ఉన్నాయి. ఇటీవల ఈ ప్లాన్ ను జెలెన్ స్కీ ప్రభుత్వానికి అందించారు.

ఈ 28 పాయింట్ల శాంతి ప్రణాళికపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతి రుస్తుమ్ ఉమరోవ్ మధ్య భేటీ జరిగింది. ఈ ప్లాన్ కు అంగీకారం తెలపాలని అమెరికా కోరుకుంటుందని ఈ సందర్భంగా విట్కాఫ్ ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతిని చెప్పారు. అయితే పలు నిబంధనలను ఉక్రెయిన్ వ్యతిరేకిస్తోంది. ఆ ప్రతిపాదనలను అంగీకరించడం అంటే తమ సార్వభౌమత్వాన్ని వదులుకోవడమేనని అంటోంది. అయితే శాంతి ప్రణాళికను మిత్ర దేశం ఉక్రెయిన్ నిరాకరిస్తున్నా, ట్రంప్ దానికి ఆమోదం తెలిపారు. '

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియనుందా?**
**ట్రంప్ ప్లాన్‌లో ఏమున్నాయి?**

అలాగే ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికలోని కొన్ని ప్రతిపాదనలను అంతర్జాతీయ మీడియా తన కథనంలో ఉదహరించింది. ఉక్రెయిన్ తూర్పు డాన్ బాస్ లో ఇప్పటికే తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంతో పాటు మిగిలిన ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాల్సి ఉంటుంది. అలాగే ఉక్రెయిన్ తన సైనిక బలాన్ని సగానికి సగం తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఉక్రెయిన్ రక్షణకు కీలకమైన అమెరికా సైనిక సహాయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఉక్రెయిన్ గడ్డపై విదేశీ బలగాలను అనుమతించకూడదు. రష్యా భూభాగంలోకి దాడి చేయగల ఆయుధాలను ఉక్రెయిన్ కు ఎవరూ ఇవ్వకూడదు. ఉక్రెయిన్‌లో రష్యన్‌కు అధికారిక భాషా హోదాను కల్పించాలి.

**శాంతి ప్రణాళిక రూపకల్పనలో పుతిన్ సన్నిహితుడు**

ఈ శాంతి ప్రణాళిక రూపకల్పనలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సన్నిహితుడు కిరిల్ దిమిత్రివ్ భాగమయ్యారు. ఈ ప్లాన్ ను దౌత్యంపై పురోగతిని చూపించడానికి ట్రంప్ అధికార యంత్రాగం చేసిన ప్రయత్నంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఈ నిబంధనలను అంగీకరిస్తే ఉక్రెయిన్ తన సార్వభౌమత్వాన్ని వదులుకున్నట్లేనని అంటున్నారు. ఈ శాంతి ప్రణాళిక రష్యాకు అనుకూలంగా ఉందని, పుతిన్ కు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు.

**జెలెన్‌స్కీ ఉక్కిరిబిక్కిరి**

మరోవైపు, స్వదేశంలో వెలుగుచూస్తోన్న అవినీతి కుంభకోణాల్లో తన సన్నిహితుల పేర్లు ఉండటంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ రాజకీయంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆయన సహాయకుల్లో పలువురిని వారి పదవుల నుంచి తొలగించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ అస్థిరతలను అమెరికా ఒక అవకాశంగా చూస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్లాన్ ను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

**ఫ్రాన్స్‌లో ఆయుధాల కొనుగోలు డీల్**

కాగా, రష్యాతో యుద్ధంలో పైచేయి సాధించేందుకు పాశ్చాత్య దేశాల నుంచి అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది ఉక్రెయిన్. ఇటీవల ఫ్రాన్స్ నుంచి 100 రఫేల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు రఫేల్ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ లో ఇరుదేశాలు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ మేరకు పారిస్ లోని ఉక్రెయిన్ దౌత్య కార్యాలయం, ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం తెలిపాయి. మరోవైపు, ఫ్రాన్స్ నుంచి ఉక్రెయిన్ అత్యాధునిక ఆయుధ సంపత్తి సమకూర్చుకునేందుకు నిశ్చయంతో ఉందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కార్యాలయం వెల్లడించింది. ఇందులో భాగంగానే రఫేల్ జెట్ విమానాలను కూడా కొనుగోలు చేయాలని భావిస్తున్నట్టు స్పష్టం చేసింది.

# మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలేస్తున్నారు : రాష్ట్రపతి ముర్ము

దేశవ్యాప్తంగా మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలి ప్రధాన స్రవంతిలోకి వస్తున్నారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారకు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తూ వామపక్ష తీవ్రవాదం నిర్మూలనను సాధ్యం చేస్తున్నాయని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్‌లో "జన్‌జాతీయ గౌరవ్ దివస్" కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రామెన్ డేకా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ సైతం పాల్గొన్నారు.

**మావోయిస్టులు కార్యకలపాలు తగ్గుముఖం పట్టాయి: ముర్ము..** కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ద్రౌపదీ ముర్ము, దేశవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్న నేపథ్యంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలన త్వరలోనే సాధ్యమవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. హింస మార్గాన్ని వీడి ప్రధాన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.

**దేశ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను!..** అంబికాపూర్‌లోని సురగుజా జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జన్‌జాతీయ గౌరవ్ దివస్ వేడుకలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రామెన్ డేకా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ కూడా హాజరయ్యారు. గిరిజన మహానాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుపుకునే ఆ వేడుకలో రాష్ట్రపతి గిరిజన సమాజానికి ప్రాధాన్యం, వారు దేశ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను వివరించారు.

**సమగ్ర వికాసానికి వారి సహకారం అత్యంత కీలకం!..** గిరిజన సమాజాలు ఇతర సామాజిక వర్గాల సరసన దశలవారీగా ముందుకు సాగాలని రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యే కొద్దీ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. దేశ సమగ్ర వికాసానికి వారి సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన బస్తర్ ఒలింపిక్స్‌లో లక్షా అరవై అయిదు వేల మందికి పైగా పాల్గొనడం విషయంలో తాను సంతోషకరంగా భావిస్తున్నానని ముర్ము అన్నారు.

**దేశంలోని గిరిజన బాలికలకు ఆదర్శం!..** క్రీడలు గిరిజన సమాజానికి సహజ ప్రతిభ, వారిలోని శక్తి, సామర్థ్యాలను బయటకు తీసే వేదికలని చెప్పారు. అంత కాకుండా క్రీడా రంగంలో గిరిజన యువత సత్తా చాటుతున్నారని, ఇటీవల రాష్ట్రప్రతి భవన్‌లో భారత మహిళల వరల్డ్ కప్ విజేత జట్టును కలిసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకంగా గిరిజన యువ క్రికెటర్ కరణ్తి గౌడ్‌ను ప్రశంసించారు. ఆమె ప్రయాణం చాలా సవాళ్లతో నిండి ఉందని తెలిపారు. కానీ కష్టపడి, అంకితభావంతో జాతీయ జట్టులో కరణ్తి గౌడ్ స్థానం సంపాదించిందని తెలిపారు. ఆమె ధైర్యం, పట్టుదల దేశంలోని గిరిజన బాలికలకు ఆదర్శమని చెప్పారు.

**మహిళలు ఎదిగితేనే సమాజం ముందుకు సాగుతుంది: రాష్ట్రపతి ముర్ము..** అయితే సంప్రదాయ క్రీడలను కాపాడి, ప్రచారం చేయడం ముఖ్యమని ఆమె హితవు పలికారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల నుంచి వెలువడే ప్రతిభావ ంతుల కోసం మెరుగైన అవకాశాలు అందుబాటులోకి రావాలని ఆమె కోరు కున్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్రను ప్రస్తావించారు. మహిళలు ఎదిగితేనే సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. వారి సాధికార తతోనే అభివృద్ధిమార్గం లోపేతం అవుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పాక్‌కు చైనా జలాంతర్గాములు, నౌకలు సరఫరా- అన్నింటిని పర్యవేక్షిస్తున్నాం : ఇండియన్ నేవీ

**- దాయాది దేశం పాక్‌కు అండగా చైనా**

**- అన్నింటిని పరిశీలిస్తున్నామన్న భారత నౌకా దళం**

పాకిస్థాన్‌కు జలాంతర్గాములు, నౌకలను చైనా అందిస్తోందని ఇండియన్ నేవీకి తెలుసని భారత నౌకాదళ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ తెలిపారు. సముద్ర సంసిద్ధతను నిర్ధారించడానికి, జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి అన్ని పరిణామాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. దేశ రక్షణ వ్యవస్థలను, ముఖ్యంగా జలాంతర్గామి వ్యతిరేక యుద్ధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**'ఆ విషయం మాకు తెలుసు- నిశితంగా పరిశీలిస్తున్నాం'**

"పాకిస్థాన్‌కు చైనా జలాంతర్గాములు, నౌకలను సరఫరా చేస్తోందని మాకు తెలుసు. మేము ప్రతిదీ నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. దాయాది దేశం పాక్‌కు త్వరలో డ్రాగన్ జలాంతర్గాములను ఇస్తోంది. కానీ మేము ఆ ప్రాంతంలోని అన్ని పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. మేం ఏం చేయాలో చేస్తున్నాం. జలాంతర్గామి వ్యతిరేక యుద్ధానికి భారత్‌కు ఎలాంటి సామర్థ్యాలు అవసరమో కూడా మాకు తెలుసు. "అని నేవీ వైస్ చీఫ్ సంజయ్ వాత్సాయన్ వ్యాఖ్యానించారు. నవంబర్ 25-26 వరకు దేశ రాజధాని ఢిల్లీలోని మాంక్ షా సెంటర్‌లో భారత నేవీ స్వావలంబన్ 2025 జరగనుంది. ఈ కర్టెన్ రైజర్ ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా, పాక్ సంబంధాల గురించి వివరించారు. పాక్ నేవీకి చైనా చేస్తున్న సాయాన్ని వెల్లడించారు."చైనా తమ దేశ అమ్ములపొదిలో మూడో విమాన వాహక నౌకను చేర్చుకోబోతోంది. అయితే రాబోయే రెండేళ్లలో భారత నేవీ అమ్ములపొదిలో కూడా బహుళ విమాన వాహన నౌక విమానాలు చేరబోతున్నాయి. అవి నిర్మాణ దశలో ఉన్నాయి. రాబోయే రెండేళ్లలో డెలివరీ అవుతాయి. గత ఐదేళ్లలో భారత నేవీ సామర్థ్యాలను మెరుగుపర్చుకుంది. ఇండియన్ నేవీ ఇతర దేశాల సైనిక సామర్థ్యాలు, సాంకేతికతలను పర్యవేక్షిస్తోంది. తదనుగుణంగా అటువంటి సాంకేతికతను ఎదుర్కోవడానికి సిద్ధం అవుతుంది. అలాగే అందుకను గుణంగా నేవీ సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటుది." అని సంజయ్ వాత్సాయన్ పేర్కొన్నారు.

**గతంలోనూ కీలక వ్యాఖ్యలు..** హిందూ మహా సముద్రంలో అదనపు ప్రాంతీయ శక్తుల ఉనికిని భారత నేవీ నిశితంగా



పర్యవేక్షిస్తోందని ఇటీవలే (నవంబరు 1న) నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ తెలిపారు. హిందూ మహా సముద్రంలో నిరంతర నిఘాను ఉంచామని పేర్కొన్నారు. నిరంతరం హిందూ మహాసముద్రంలో 40- 50 నౌకలు తిరుగున్నాయని వెల్లడించారు. అయితే ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొవడానికి ఇండియన్ నేవీ సిద్ధంగా ఉందని చెప్పారు.

**ఢిల్లీలో నేవీ స్వావలంబన్ 2025..** భారత నేవీ స్వావలంబన్ 2025 ఎడిషన్ నవంబరు 25,26 తేదీల్లో ఢిల్లీలోని మాంక్ షా సెంటర్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ అగ్రనేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రానున్నారు. ఈ ఎడిషన్‌లో సాంకేతికత పురోగతి, స్వదేశీ ఆయుధాల సామర్థ్యం, ఆత్మనిర్భరత వంటివి హైలైట్ కానున్నాయి. భారత నేవీ స్వావలంబన్ 2025 అనేది ఆవిష్కర్తలు, స్టార్టప్స్, పరిశ్రమలు, సాయుధ దళాలను ఒకచోట చేర్చే వేదిక. ఈసారి స్వదేశీ ఆయుధాల తయారీని పెంచడంపై చర్చ జరగనుంది. పెరుగుతున్న స్వదేశీ సామర్థ్యాల దృష్ట్యా, నావికాదళం ఇప్పటికే స్వార్మింగ్ సామర్థ్యాలతో 12 బోట్స్‌ను ఆర్డర్ చేసింది.

**పాక్ అండగా డ్రాగన్...** కాగా, గత కొన్నాళ్లుగా పాక్, చైనా మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో పాక్‌కు అంతరిక్ష రంగంలోనే కాకుండా నౌకాదశం విషయంలో కూడా డ్రాగన్ అండగా ఉంటోంది. అన్ని విషయాల్లో సాయం చేస్తోంది. ఎనిమిది హేంగోర్ క్లాసిక్ జలాంతర్గాముల కోసం చైనాతో పాకిస్థాన్ దాదాపు 5 బిలియన్ డాలర్ల విలువైన డీల్ కుదుర్చుకుంది. అందులో భాగంగా రెండో జలాంతర్గామిని హుబేయ్ ప్రావిన్స్‌లో అందజేసినట్లు చైనా మీడియా ఇటీవలే తెలిపింది. ఒక్క జలాంతర్గాములే కాదు, ఇటీవల కాలంలో నాలుగు అధునాతన నౌకా ఫ్రిగేట్లను కూడా పాకిస్థాన్‌కు డ్రాగన్ ఇచ్చింది.

# ఇకపై బోర్డర్‌లో నో మోర్ గేమ్స్..

కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టులు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు మావోయిస్టులు చొరబడకుండా పటిష్ట నిఘా వేసినట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు.

2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశంతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు.

2014లో 126 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జార్ఖండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు.

# తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్... హాజరైన మోదీ, చంద్రబాబు

జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది.

నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

# ఉగ్రవాదులకంటే వారే డేంజర్- అది సాధారణ అంశం కాదు: సుప్రీంలో పోలీసులు

దేశ వ్యతిరేక చర్యల్లో మేధావుల పాత్ర పెరుగుతున్నదంటే అది సాధారణ అంశం కాదు, క్షేత్రస్థాయిలో పనిచేసే ఉగ్రవాదుల కంటే వీరే ఎక్కువ ప్రమాదకరమని ఢిల్లీ పోలీసులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. 2020లో ఢిల్లీలో జరిగిన అల్లర్ల కేసులో నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితర నిందితుల బెయిల్ పిటిషన్లను వ్యతిరేకిస్తూ పోలీసుల తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు బలమైన వాదనలు వినిపించారు. 2020లో పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరసత్వ పట్టిక వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన భారీ నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు కొనసాగిన అల్లర్లలో 53 మంది మృతి చెందగా, వందలాది మంది గాయపడ్డారు. ఈ అల్లర్లకు సంబంధించి ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్ తదితరులపై మునుపటి ఐపీసీ సెక్షన్లతో పాటు ఉగ్రవాద నిరోధక చట్టం %ఖూూూ% కింద కేసులు బుక్ చేశారు. అప్పటి నుంచి వీరు దాదాపు ఐదేళ్లుగా నిర్బంధంలో ఉన్నారు. బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా, కేసు దర్యాప్తులో, విచారణలో జరిగిన ఆలస్యానికి నిందితులే ప్రధాన కారణమని ఏఎస్‌జీ రాజు ధర్మాసనానికి వివరించారు. ఈ జాప్యాన్ని ఇప్పుడు బెయిల్ కారణంగా చూపించలేరని స్పష్టం చేశారు. 'వారు సాగదీస్తే దాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. న్యాయవ్యవస్థను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఇది అని రాజు వాదించారు. శర్జీల్ ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశాడన్న ఆరోపణను బలపరచేందుకు పోలీసులు సుప్రీం కోర్టులో సంబంధిత వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించారు. ఇమామ్ ఒక ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అని, ఇటీవలి కాలంలో ఒక ట్రెండ్ మొదలైందని తెలిపారు రాజు.డాక్టర్లు, ఇంజినీర్లు తమ వృత్తి పనులు వదిలిపెట్టి దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం పెరిగింది. వీరి ప్రభావం ఎక్కువ, అందుకే వీరు మరింత ప్రమాదకరులని వ్యాఖ్యానించారు. నిరసనల అసలు ఉద్దేశ్యంపై కూడా ఢిల్లీ పోలీసులు సందేహాలు వ్యక్తం చేశారు. 'ఇవి సాధారణ ప్రజా ఆందోళనలు కావని చెప్పారు ఏఎస్‌జీ రాజు. హింసతో కూడిన సమన్విత ప్రణాళిక అని, అంతర్జాతీయ మీడియాలో ఇమేజ్ క్రియేట్ చేసుకునేందుకు అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనను ఉపయోగించుకున్నారని చెప్పారు. ప్రభుత్వాన్ని అస్థిరం చేయడం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం, దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టించడమే వీరి యాజమాన్య లక్ష్యమంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ కేసు కేవలం వ్యతిరేక ఉద్యమం కాదని, మతరంగ ప్రాతిపదికన సమాజాన్ని విభజించే కుట్ర అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా వాదించారు. నిరసనల పేరుతో దాగి ఉన్న పెద్ద ప్లాన్ ఇదని తెలిపారు. హింసకు దారి తీసిన సంఘటనలు ఒక్కసారిగా జరగలేదని, నిందితుల మధ్య జరిగిన సంభాషణలు, సమావేశాలు, విభిన్న ప్రాంతాల్లో జరిగిన కార్యకలాపాలు అని ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి: ప్రాసిక్యూషన్‌కు కేటీఆర్‌ను అనుమతించడంపై బండి సంజయ్

ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు.జేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు.మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు.దఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు.

## భిన్నత్వంలో ఏకత్వంగా ఇల్లందు ఉర్సు వేడుకల్లో పరిమళించిన మతసామరస్యం దశాబ్దాలుగా ఇల్లందు హజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్...లో కొనసాగుతున్న సంప్రదాయ వేడుక.





తొలి సమయం, ఇల్లందునవంబర్, 20.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,ఇల్లందు హజరత్ నాగోల్ మీరా దర్గా షరీఫ్ లో.. ఉరిసే షరీఫ్ 23వ ఉరుసు మహోత్సవాలు సంప్రదాయ రీతిలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.. ఇల్లందు పట్టణంలోని దర్గా నుంచి చాదర్.. వేడుకతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి..ఇల్లందు పట్టణం దర్గా నుంచి సత్యనారాయణపురం దర్గా వరకు కొనసాగిన జులూస్ ప్రదర్శన కార్యక్రమం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి సంవత్సరం కార్తిక మాసంలో జరిగే ఇల్లందు హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ లో ఇప్పటికే 22 సార్లు ఉరుసు ఉత్సవాలు కన్నుల పండుగగా జరగ ఈ సంవత్సరం మరోసారి ఈ ఉత్సవాలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు భద్రాద్రి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల భక్తులతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు ప్రతి ఏటా వస్తుండడం ప్రత్యేకతగా నిలిచింది. ఉర్సు ఉత్సవాల సందర్భంగా జరిగే ప్రదర్శనలో నాందేడ్ నుంచి ఫకీర్లు, దిల్లీ, మహారాష్ట్ర నుంచి మత పెద్దలు సంప్రదాయ రీతిలో పాల్గొనడం ప్రత్యేకతగా కొనసాగుతూ వస్తుంది.పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తల్లెత్తకుండా దర్గా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ వస్తున్నారు. ఇల్లందు పట్టణంలో హజరత్ ఖాసిం దుల్లా దర్గ షరీఫ్ నుంచి డప్పు, వాయిద్యాలు, కోలాటాలతో, కొమ్ము డప్పు కళాకారులు, గుర్రం బగీలు, ఒంటెలతో జులూస్ వివిధ రూపాలలో కళాకారులు ప్రదర్శనగా పాల్గొని దేవుడు విగ్రహాలకు ఇల్లందు శివారు సత్యనారాయణపురంలోని హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్లో ఊరేగింపుగా తీసుకువస్తారు. ఊరేగింపు ద్వారా వెళ్తున్న విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటూ తన్మయత్వం పొందుతారు. హజరత్ నాగుల్ మీరా మౌలాచాంద్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఇల్లందు పట్టణంలోనీ నంబర్ 2 బస్తీలోని హజరత్ ఖాసీం దుల్వా దర్గా షరీఫ్ నుంచి అలంకరించిన రదాలతో.. డప్పు వాయిద్యాలు, కోలాటాల నడుమ గుర్రపు బంగీలు, ఒంటెలపై భక్తులు దేవుడు విగ్రహాలను సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా మౌలాచాంద్ దర్గా షరీపు తీసుకెళ్లారు. ఈ క్రమంలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నిష్ట దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులు దేవుడికి పెట్టే ప్రసాదాన్ని భుజాలపై మోసుకెళ్లారు. కోయ నృత్యాలు, కేరళ డప్పులు అందరినీ ఆకట్టుకున్నాయి. దర్గాకు చేరుకున్న అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందిస్తారు సంప్రదాయంతో మతసామరస్యంగా జరిగే ప్రదర్శనతో ఏటా కార్తిక మాసంలో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంటుంది... వేడుకలకు పలువురు వీఐపీలు కూడా పాల్గొనడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తుంది. శ్రీరామనవమి వేడుక పట్టాభిషేకం ఘట్టాలను సైతం గత మూడేళ్లుగా దర్గాలో నిర్వహిస్తూ మతసామరస్యాన్ని చాటుతూ వస్తున్నారు.

### మాకు ప్రాణ రక్షణ కల్పించండి

### పోలీసులను ప్రేమ జంట వేడుకోలు.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 20.గత ఏడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్న జంట ఓ దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకొని ప్రాణ రక్షణ కోసం, ఇల్లందు పోలీసులను ఆశ్రయించారు. ఆ జంటకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు, ప్రేమ జంట తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఇల్లెందు పట్టణంలోని 24 ఏరియాకు చెందిన మేదరి సందీప్ కుమార్, చెరువు కట్ట ఏరియాకు చెందిన అనూష గత ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల అనూషకు పెళ్లి సంబంధాలు ఇంట్లో వారు చూస్తుండడంతో అనూష అంగీకారంతో సందీప్ పాల్వంచ నవభారత్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రేమ వివాహం చేసుకున్నారు వీరికి కులాంతర వివాహం కావడంతో తమ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందంటూ అనూష పోలీసులను వేడుకున్నారు. సందీప్ కు తన కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి హాని జరిగినా ,వెంటనే తాను కూడా చనిపోతానని తెలిపారు. తమ గురించి ఎవరు కూడా పట్టించుకోవద్దని వేడుతున్నారు. నా ఇష్ట పూర్వకంగా సందీప్ ను వివాహము చేసుకోవడం జరిగిందని పోలీసుల సమక్షంలో అనూష చెప్పినట్లుగా విలేకరులు తెలిపారు. తమ ప్రేమ వివాహంలో సందీప్ తల్లిదండ్రుల పొత్తిడి ఏమీ లేదని అనూష తెలిపారు.

# స్థానిక పాలకుల వైఫల్యం వలన ఇల్లందు మనుగడ ప్రశ్నార్ధకం

### ఎఐటియుసి పై ఐఎన్టియూసీ తప్పుడు ప్రకటనలు మానుకోవాలి.

### డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్.



**తొలి సమయం, ఇల్లందునవంబర్, 20.** ఇల్లందు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు గురువారం ప్రకటన విడుదల చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 135 సంవత్సరాల చరిత్ర కలిగి బొగ్గుకు పుట్టిన ఇల్లు ఇల్లందు మనుగడ స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం వలన ప్రశ్నార్ధకంగా మారింది అని కేవలం వారి స్వార్ధం కొసం కావాలని స్థానికులను రేచ్చకొట్టి కేసులు పెట్టించి తమిశా చూస్తున్నారు అని దుయ్యబట్టారు స్థానిక ప్రాతినిధ్యం సంఘం ఐఎన్టియూసీ ఎఐటియుసి పై తప్పుడు ప్రచారాలు చేస్తు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని పూసపల్లి ఓసి ప్రజాభిప్రాయ సేకరణ, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్, కుమ్మరి బస్తి, కంపెనీ సర్వే చేస్తున్న క్రమంలో తలెత్తిన వివాదాలలో సద్దుమణిగేలా చేసి సర్వే పూర్తి చేయించినది ఎఐటియుసి సిపిఐ అక్కడ ప్రజలను ఒక్కతాటి పై తెచ్చింది ఎఐటియుసి సర్వేల సమయంలో ఎందుకు ప్రశ్నించలే అప్పుడు ఎక్కడ వున్నారు ఈ నాయకులు అని ప్రశ్నించారు కండువలు జేండాలు మార్చినట్లు మాటలను మార్చేగుణం ఐఎన్టియూసీ నాయకులది పూసపల్లి ఓసి విషయంలో అనేక సార్లు ఆందోళనలు చేసింది ఎఐటియుసి, చైర్మన్ స్థాయిలో, డైరెక్టర్ పా స్థాయిలో జరిగిన సమావేశంలో అనేక సార్లు మాట్లాడడం జరిగింది అని పూసపల్లి ఓసి నిర్వాసితులకు న్యాయం చేయాలని పరిహారాలు ఇప్పించండి కలెక్టర్ గారితో మాట్లాడండి అని స్థానిక ఎమ్మెల్యే గారికి వినతిపత్రాలను ఇస్తే ఏమి చేసారు ఈ మంత్రులతో మేము మాట్లాడినం అంటున్న నాయకులు ఎందుకు నిర్వాసితులకు సమస్య పరిష్కరిస్తలేరో చేప్పాలని అన్నారు స్థానిక కార్మికులు బదిలీలు అయితా వుంటే చోద్యం చూస్తూ నెడు ఎఐటియుసి ని విమర్శించడం సిగ్గు చేటు అని అన్నారు ఎఐటియుసి ఎప్పటికి కార్మికుల పక్షమే వుంటుంది పూసపల్లి ఓసి ఒక యూనిట్ సింగరేణి చేప్పట్టాలని ఒత్తిడి తెస్తున్నామని వారు అన్నారు ఇల్లందు మనుగడకు ఎప్పుడు ఎఐటియుసి ముందుండి పొరాడుతుందని అన్నారు ప్రభుత్వం వుందని అహంకారంతొ ఎఐటియుసి పై దివాలాకొరు మాటలను మాని ప్రకటనలకే పరిమితం అవుతు కార్మికులను విస్మరించిన సంఘం ఐఎన్టియుసి అని దుయ్యబట్టారు ఎఐటియుసి పై తప్పుడు ప్రకటనలు మానుకోవాలని హితవు పలికారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు





తొలి సమయం పెబ్బేరు నవంబర్ 20పెబ్బేరు పట్టణ ఇలవేల్పు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి సంబంధించి గురువారం ఉదయం శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డిని తన స్వగృహంలో కలిసి వినతిపత్రంఅందజేశారు.ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈనెల 30వ తేదీనఅమ్మవారినిదర్శించుకుని ఆలయ నిర్మాణానికి సంబంధించిన విషయాలపై గుడి దగ్గర చర్చిద్దామని తెలియజేశారు.అంతేకాకుండా ముందుగా ఒక కమ్యూనిటీ భవనాన్నినిర్మాణంచేసుకునేందుకు ప్రభుత్వం తరపున పది లక్షల అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు భగవంతు యాదవ్, యువజన సంఘం అధ్యక్షుడు మహేష్ యాదవ్, సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,బుర్రమోనిరాములు,బాను ప్రకాష్ రెడ్డి,నేష వెంకట రమణ, శ్రీకృష్ణ యాదవ సంఘంసభ్యులుఆంజనేయులు,బీసీవెంకట్,మేకలఎల్లయ్య, గుడిసె బుచ్చన,చింతల్ పెంటయ్య,తొండఎల్లయ్య,జుర్రు గోవింద్, తొండ వెంకటయ్య, నీలయ్య, పూజారి చంద్రయ్య, మేకల వెంకటస్వామి,గట్టుయాదవ్,బత్తుల రాజశేఖర్,తొండ రామేష్ ,తొండ పరమేష్, బలరాం, శ్రీకాంత్,శివ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కంటాయపాలెంలో రూ.

# 9.07 కోట్లతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన..

### ఎంపీ కడియం కావ్య % ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిసి పనులకు శ్రీకారం..



తొలి సమయం తొర్రూరు నవంబర్ 20తొర్రూరు మండలంలోని కంటాయపాలెం గ్రామంలో %భావీ+హ్% పథకం కింద మంజూరైన రూ. 9 కోట్లు 07 లక్షల విలువైన వంతెన నిర్మాణం పనులకు ఈరోజు శంకుస్థాపన ఘనంగా జరిగింది. గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన కీలక కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కలిసి శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు..
శంకుస్థాపన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తొర్రూరు మండలంలో రవాణా సౌకర్యాలను పూర్తిగా మార్చే దిశగా ఈ వంతెన నిర్మాణం కీలకం. కంటాయపాలెం గ్రామం సహా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న వర్షాకాల ఇబ్బందులు ఇక శాశ్వతంగా పరిష్కారమవుతాయి అని తెలిపారు..
ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో భారీ నిధులు తీసుకొచ్చాం. ప్రాంతాల అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి అని చెప్పారు..
కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం భావన ఒక్కటే ౦ గ్రామం అభివృద్ధి చెందాలి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. కంటాయపాలెం వంతెన ఈ మండలానికి కొత్త జీవం పోస్తుంది అని అన్నారు..
గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాల్లో విప్లవాత్మక మార్పు కంటాయపాలెం గ్రామం మరియు పక్కనున్న తండాలు, గ్రామాల ప్రజలకు ఈ వంతెన ఒక కీలక మౌలిక వసతి. వర్షాకాలంలో అడ్డంకులు, పంటల రవాణా ఇబ్బందులు, విద్యార్థుల ప్రయాణం వంటి సమస్యలు ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నాయి. ఈ వంతెన పూర్తయిన తర్వాత రాకపోకలు సులభమవుతాయి అత్యవసర సేవలు త్వరగా చేరుతాయి. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా పెరుగుతుంది. గ్రామీణ పథకాల అమలు వేగవంతం అవుతుంది..
స్థానిక ప్రజలు నాయకులను అభినందిస్తూ, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి ఇప్పుడు నెరవేరుతోందని పేర్కొన్నారు..
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నియోజకవర్గ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు..

### జర్నలిస్ట్ శ్రీనివాస్ మృతి బాధాకరం.

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిజిటల్ మీడియా విలేకరులు.



తొలి సమయం తొర్రూర్ నవంబర్ 20తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ అందరికీ జర్నలిస్టులకు కుటుంబ సభ్యుని వలె ఉండే శ్రీనివాస్ అకాల మరణానికి తొర్రూర్ డిజిటల్ మీడియా విలేకరులు అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,తెలియజేసినారు. శ్రీనివాస్ మృతి డిజిటల్ మీడియా విలేకరులకు తీరని లోటు అన్నారు. శ్రీనివాస్ కుటుంబానీ కి చేదోడు వాదోడుగా ఉంటామని డిజిటల్ మీడియా విలేకరులు అన్నారు. శ్రీనివాస్ మృతి తీరనిలోటని డిజిటల్ మీడియా విలేకరులు మహంకాళి వెంకటేశ్వర్లు పూర్ణ యశ్వంత్ ఏర్పుల మహేష్ ధరావత్ రాజేష్ మంగళపల్లి నాగరాజు ఎండి రహీం పడిపెద్ది కార్తీక్ మహేందర్ భరత్ కుమార్ హరీష్ రవి ఉమేష్ బషీర్ మహేందర్ యాకమల్లు రమేష్ తోరూర్ మండలానికి చెందిన అందరూ డిజిటల్ మీడియా విలేకరులు శ్రీనివాస్ మృతి తీరనిలోటని అతను ఏ లోకాన ఉన్న సుఖంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని విలేకరులు మాట్లాడుతూ అన్నారు.

### వ్యాస రచన లో ప్రశంసా పత్రం అందుకున్న కానుగంటి తరుణీ..



తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 21:జిల్లా కేంద్రం లో లైబ్రరీ కార్యాలయం లో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కానుగంటి తరుణి తండ్రి వీరన్న కు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పెరుకనాడు ఎడిటర్ గా పనిచేస్తున్న తరుణీ తండ్రి సంతోషాన్ని వ్యక్తం చేసారు, తన కూతురు ఇలాంటి విజయాలు ఎన్నో సాదించాలని, విద్యాపరంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకున్నారు

## పాతపల్లి.శ్రీ శ్రీ శ్రీ చింతకుంట ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం





% తొలి సమయం పెబ్బేరు నవంబర్ 20 పెబ్బేరు మండలంలోని పాత పల్లిశ్రీశ్రీశ్రీచింతలకుంటఆంజనేయస్వామి ఆలయంలో ఈరోజు అనగా నాడు కార్తీక (చివరి) అమావాస్య సందర్భంగా శ్రీవారి సేవాకులు సితార.వెంకటేశ్వర్లు,అలివేలమ్మ దంపతులు గధ స్తంభం దగ్గర 360 వత్తుల కార్తీక దీపం వెలిగించి స్వామి వారికి ప్రత్యేక పూజ్య కార్యక్రమం పూజారి శ్రీకాంత్ గారి అధ్వర్యంలో అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బాన అక్కడికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం గోల్లబోయ తిరుపతయ్య,బారన్న గారి ఆంజనేయులు గారి అధ్వర్యంలోజరిగింది.వండి వార్చి,వడ్డించిన,పాతపల్లి గ్రామస్తులకు శ్రీశ్రీశ్రీ చింతలకుంటఆంజనేయస్వామికృప కుపాత్రులుకాగలరని,వారికి ధన్యవాదములు తెలియచేసిన శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు.

## ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 20శత్రువుకు తవంచని స్వాతంత్ర్య పోరాట యోధుడు టిప్పు సుల్తాన్ గారి 274వ జయంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని ఉర్దూ మీడియం స్కూల్ లో నందు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్
అనంతరం ఆయన జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఉప అధ్యక్షుడు జాకీర్, జనరల్ సెక్రెటరీ అమెర్, అవాజ్ కమిటీ జిల్లా సెక్రెటరీ ఖాజా గారు ఉర్దూ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ నసిరున్ నిస, తదితరులు పాల్గొన్నారు

## కార్తీక వనభోజనాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు.





తొలి సమయం, వనపర్తి, నవంబర్ 20 కార్తీక మాసం సందర్భంగా వనపర్తి పట్టణం బాలనగర్ (4వార్డు) ఆంజనేయస్వామి ఆలయంలో వనభోజన ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ కార్యక్రమములో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని కార్తీక మాసం పవిత్రమైంది అని శుభాకాంక్షలు తెలియజేశారు
మాజీ మంత్రి గారి వెంట గులాం ఖాదర్,ఉంగళం తిరుమల్, ఎర్ర శ్రీను, నీలస్వామి, ప్రశాంత్, బాలరాజు, వసంత, చిట్యాల రాము

# ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణలో క్యాంపస్ డెమోక్రసీ పునరుద్ధరణకు శంఖారావం.





తొలి సమయం, వనపర్తి నవంబర్ 20ఎన్ ఎస్ యూ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు వనపర్తి జిల్లా లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మరియు సంతకాల సేకరణ ఎన్ ఎస్ యూ ఐ వనపర్తి జిల్లా నాయకులు
బి.శ్రీకాంత్ అధ్యర్యంలో భారత ఉక్కు మహిళ, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్రంలోని అన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘ ఎన్నికలను తిరిగి ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా లో క్యాంపస్ డెమోక్రసీ ఉద్యమంను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా లో నీ కళాశాల లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది వారు మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడిన ధీరవనిత ఇందిరా గాంధీ గారి ఆశయాలతో మన విద్యార్థి సమాజంలో ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేద్దాం. ఈ ఇందిరా గాంధీ జయంతి తెలంగాణలో క్యాంపస్ డెమోక్రసీ పునరుద్ధరణకు శంఖారావంగా నిలవాలనీ పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ వనపర్తి జిల్లా నాయకులు అనిల్ కుమార్ ,శివ కుమార్,భాను యాదవ్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొనారు .




# ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ .

**ప్రైవేట్ హాస్పిటల్స్ లో సిజేరియన్ ఆపరేషన్లకు అడ్డు అదుపులేకుండా పోయింది..**

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్**

తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.20గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ హెూం, జీవనజ్యోతి హాస్పిటల్, ఆయూష్ హాస్పిటల్, ఆరోగ్య హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని సిజేరియన్ చేయాల్సిన పరిస్థితులు వున్నప్పుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేయాలని నిబంధనలను ఉల్లగించి ఎవరైనా చేసినట్లైతే వారి రిజిస్ట్రేషన్ కాన్సెల్ చేసేందుకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా



ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, ఎంటిపి చట్టం ప్రకారం నమోదు చేసుకున్న ఆసుపత్రులు మాత్రమే అబార్షన్ లు చేయాలని, నమోదు చేయని ఆసుపత్రుల లో గర్భవిచ్చితి చేసినట్లైతే ఎంటిపి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని ఆయన పేర్కొన్నారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేరుకొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమం లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశి జ్యోస్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, నోడల్ అధికారి డాక్టర్ ప్రత్యూష, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు హెచ్ ఈ ఓ లోక్య, అనిల పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండండి ఉన్నత శిఖరాలు చేరుకోండి

**జిల్లా సంక్షేమ అధికారిని: సబిత**

అంతర్జాతీయ బాలల దినోత్సవం ఏకలవ్య గురుకుల పాఠశాల మహబూబాబాద్ నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ బాలల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సబిత , మాట్లాడుతూ బాల బాలికలు తమ లక్ష్యాలను మరిచిపోకుండా ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకుండా విద్య పైన మనసు కేంద్రీకరించాలని, ఆరోగ్యంగా ఉంటూ మంచి అలవాట్లు నేర్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని సబిత కోరారు. అదేవిధంగా జిల్లా విద్యాధికారి దక్షిణ మూర్తి గారు మాట్లాడుతూ బాలబాలికలందరికి అంతర్జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బాలల కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి ,సభ్యులు డాక్టర్ డేవిడ్, సిడిపివోలు శిరీష, లక్ష్మి, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి,మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి




కమలాకర్, వీరన్న, నరేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపల్ అరుణ్ కుమార్, ప్రత్యూష, పాషా, రమేష్ వెంకన్న కళ్యాణి ఉపేందర్ సాయి, బాలుర బాలికల చిల్డ్రన్ హెూమ్ మరియు ఆశాభవన్ దైవ కృప స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రీదేవి ధనలక్ష్మి లోకేష్ విజయ్ మహేశ్వరి ,అరుణ ,హిమబిందు పాల్గొన్నారు

## వనపర్తి శ్రీ షార్వాణి స్టీల్ సెంట్రింగ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక.





తొలి సమయం, వనపర్తి నవంబర్ 20 వనపర్తి టౌన్ లొ ఈ రోజు సెంట్రింగ్ పని చేసే కార్మికులు అందరు కలిసి శ్రీ షార్వాణి స్టీల్ సెంట్రింగ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. వనపర్తి శ్రీ షార్వాణి స్టీల్ సెంట్రింగ్ నూతన అధ్యక్షులు గా శ్రీ చిలుక సత్యనారాయణ సాగర్ ని ఎన్నుకోవటం జరిగింది. ఉపాధ్యక్షులుగా శ్రీ బొడ్డుపల్లి తిరుపతయ్య, మరియు కే చంద్యయ్య ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా బొడ్డుపల్లి రాములు, కోశాధికారి గా పి. ప్రతాప్ ని ఎన్నుకోవడం జరిగింది.

## గుట్ట శిఖం ఆక్రమణ



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 20: గుట్ట శిఖమును ఆక్రమణకు గురి చేస్తున్నారంటూ నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన వనకురి వెంకటనర్సయ్య గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేశాడు. మండల కేంద్రంలో ని శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన పెద్దగుట్ట చుట్టూ బాట ఉండేదని ,అట్టి బాటను కొంత మంది భూకబ్జాదారులు తమ ఆధీనంలోకి తీసుకొని చుట్టూ పెన్షన్ తిప్పుతున్నారని పిర్యాదు చేయడం తో ఆర్ ఐ అఖిల్ ,సర్వేయర్ గుట్ట ప్రాంతానికి వెళ్లి పనులను నిలిపివేశారు. గుట్ట చుట్టూ దారి ఉందని గ్రామ ప్రజలు అధికారులకు తెలియజేశారు. చారిత్రత్మక పెద్ద గుట్ట చుట్టూ ఉన్న బాటను కబ్జాదారుల కోరల నుండి కాపాడాలని నర్సింహులపేట గ్రామస్తులు కోరుతున్నారు..

## మరొకసారి మానవత్వం చాటుకున్న డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 20 :మరొకసారి మానవత్వం చాటుకున్న డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ గారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన గుండ గాని పద్మ అనారోగ్యం తో బాధపడుతు... పేదరికంతో ఇబ్బంది పడుతూ ఉంటే ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే గారు మానవత్వంతో ప్రభుత్వం నుండి రెండు లక్షల 50 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది

## 4వ ఈఎంఆర్ఎస్ జాతీయ క్రీడా మహోత్సం -2025లో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తొలి సమయం దంతాలపల్లి నవంబర్20:హైదరాబాద్‌లో జరిగిన 4వ ఈఏంఆర్ఎస్ జాతీయ క్రీడా మహోత్సవం%-%2025 కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎంఎల్ఏ డా. జాటోత్ రామచంద్ర నాయక్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈఏంఆర్ఎస్ విద్యార్థులు తమ ప్రతిభను జాతీయస్థాయిలో చాటుకునేందుకు ఇది గొప్ప వేదిక అని అన్నారు.డా. రామచంద్ర నాయక్ గిరిజన విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే ఈఏంఆర్ఎస్ పాఠశాలలు దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు.హైదరాబాద్‌లో జరిగిన ఈ మహోత్సవంలో పలు రాష్ట్రాల ఈఎంఆర్ఎస్ విద్యార్థులు పాల్గొని వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచారు.

# ఎన్నికల కమిషనర్ శ్రీ రాణి కౌముదిని, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్..





తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 20:గ్రామపంచాయతీ ఎన్నికల కమిషనర్ నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాద్ నుండి శ్రీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీ రాణి ఎన్నికల అధికారులతోకౌముదిని, ఎన్నికల కమిషన్ అధికారులు మకరంద్, స్రీజన, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ %అ% మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో.. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు మెజిస్ట్రేట్కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం డిపిఓ హరిప్రసాద్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లపై అవగాహన సదస్సులు, నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి..





**జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో..**

తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 20:

ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్పుల పై అవగాహన సదస్సులు మరియు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆదేశాలిచ్చారు,

మండల విద్యాధికారులు స్పెషల్ ఆఫీసర్స్, ఎస్సీ వసతి గృహ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధ్యక్షతన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిపారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్తోఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. ఎస్సీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ పై అవగాహన తోపాటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న బాలురకు 1000/-రూపాయలు, బాలికలకు 1500/- రూపాయలు, మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 9 మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 3500/- వందలు మరియు ప్రైవేటు స్కూల్స్ లో చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు 7000/- రూపాయల చొప్పున మంజూరి చేయబడును అన్నారు ఇందుకు కావలసిన ధృవీకరణ పత్రాలు ఆధార్ కార్డుఆధార్ కార్డు కులం ధ్రువీకరణ పత్రాలు విద్యా దృవ పత్రం, మరియు పాస్పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు ఎకౌంటు ఉండాలని అన్నారు. కుల ధృవీకరణ పత్రాలు సకాలంలో అందించుటకు సంబంధిత ఎమ్మార్వోలకు, బ్యాంకు ఎకౌంటు కొరకు ఎల్డిఎం లకు ఆదేశాలిచ్చారు

ఈ కార్యక్రమంలో డీఎస్సీ. డి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు డి ఓ,డి ఈ ఓ, మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు,

## అన్నపూర్ణ సేవ ట్రస్ట్ సారథ్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది





తొలిసమయం, కొత్తగూడెం, నవంబర్ 20 : అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య, పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అమావాస్యను పురస్కరించుకొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ సెంటర్లో సింగరేణి చిల్డ్రన్స్ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) తూము.చౌదరి, పాల్గొని అన్నప్రసాద వితరణ ప్రారంభం చేశారు.

ఈసందర్భంగా అతిథులు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి పౌర్ణమి, అమావాస్య రోజున ఈ కార్యక్రమం ఘనంగా జరుగుతుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసుంధర షాపింగ్ మాల్ యజమాని తాటిపల్లి శంకర్ బాబు, అత్తులూరు ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కోడుమూరు శ్రీనివాస్, ముక్కా కనకేశ్వరరావు, పసుమర్తి శ్రీనివాస్, ఐకా ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె%శీ%.శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ. గౌస్ పాషా, దళిత హక్కుల నాయకులు అంతడపుల కృష్ణ, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, ఎండీ. అయబ్ ఖాన్, బహుజన నాయకులు ఉయ్యూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ రివ్యూలో పాల్గొన్న మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 20: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు జరిగిన నేర పరిణామాలపై రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగానేర గణాంకాలు,ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి,శాంతి భద్రతా చర్యలు,మహిళలు మరియు శిశువుల భద్రత,సైబర్ నేరాల అదుపు కోసం చేపడుతున్న చర్యలుపలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు.

మహబూబాబాద్ జిల్లా తరఫున జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సమావేశంలో పాల్గొని,జిల్లా నేర ధోరణులు,పెండింగ్ కేసుల స్థితి, ముఖ్య విచారణల పురోగతి,నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీకి సమర్పించారు.డీజీపీ గారు సమావేశంలో మాట్లాడుతూ అన్ని జిల్లాల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు స్పీడీ జస్టిస్ అందించేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ,ప్రజల భద్రత మరియు నేర నియంత్రణలో రాజీ లేనితనంతో పనిచేస్తూ, జిల్లాలో ఎలాంటి నేరాలకు అవకాశం ఇవ్వకుండా క్రమశిక్షణాత్మక చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు.ఈ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటువెర్టికల్ డీఎస్పీ మోహన్,డీసీఅర్బీ ఇన్స్పెక్టర్ ఉపేందర్పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శుక్రవారం 21 నవంబర్ 2025


# మిసిమి జడకు పసిమి తళుకు



మిసిమి జడకు పసిమి తళుకు ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ఇక్కడ కండ్లను కట్టిపడేసేలా కనిపిస్తున్నది కిషన్‌దాస్ జువెలరీ సంస్థ రూపొందించిన మేలిమి బంగారు జడ.

బర్మీస్ రూబీ, పోల్కీలను జతచేసిన ఈ జడకు చివర జడకుచ్చులు అందంగా వేలాడేలా రూపొందించారు. మీనం ఆకృతిలో వచ్చే డిజైన్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. దానిపైన పచ్చులు, కెంపులు, పోల్కీలు పొదిగి చేసిన జడబిళ్లకు రెండు వైపులా ముత్యాలసరాలు ముగ్ధంగా అమరిపోయాయి. ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్‌వైట్ రంగు చీర రితికా మీర్‌చందానీ కలెక్షన్‌లోనిది.

# వేణుగానం జయప్రదం



వేణుగానం జయప్రదం రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది.. రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది..ఇంటి పనుల్లో తలమునకలైన ఆ గృహిణికి ఇంపైన వేణుగానం వినిపించింది. తను కూడా గాయని కావడంతో ఆ వాద్య సంగీతాన్ని మనసారా ఆస్వాదించింది. 'ఎవరిదో ఈ మురళీ గానం..' అనుకుంటూ తలతిప్పి చూసింది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కూతురు.. జయప్రద. చేతిలో వేణువు. స్వరానికి తగ్గట్టు పిల్లనగ్రోవిని పలకరిస్తున్న ప్రాణవాయువు. అప్పటికి జయ వయసు పన్నెండు. జయప్రదా రామమూర్తి కుటుంబీకులు కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందినవారు. తాతల కాలంలోనే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వెంకటరమణ రామమూర్తి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్. తల్లి ప్రేమా రామమూర్తి సంగీత విద్వాంసురాలు. ఇంట్లో కర్ణాటక సంగీతం మారుమోగేది. తండ్రి శాస్త్రవేత్త కావడంతో అనేకానేక విషయాల మీద లోతైన చర్చలు జరిగేవి. కాబట్టే, 'ఫ్లూటిస్ట్ కాకపోయి ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అధికారిని అయ్యేదాన్ని' అంటారు జయప్రద. వేణుగానం మీద మక్కువతో, పాకెట్ మనీలో నుంచి రూ.60 ఖర్చుపెట్టి ఫ్లూట్ కొనుక్కున్నారు జయప్రద. తొలిరోజుల్లో సొంతంగానే సాధన చేసినా.. ఆ తర్వాత నటేషన్ రమణి దగ్గర శిష్యరికం చేశారు. హరిప్రసాద్ చౌరాసియా సమక్షంలో కొంతకాలం సాధన చేశారు.

**సంగీతమా? చదువా?**

ప్రతి మనిషి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. గడ్డుకాలం వచ్చి తీరుతుంది. జయప్రద కూడా అలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తండ్రి అకాల మరణం ఆ కుటుంబంలో ఓ పెద్ద కుదుపు. చదువు, వేణుగానం.. ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఐఏఎస్ ఆలోచనకు స్వస్తి పలికారు. సంగీతాన్ని కెరీర్‌గా ఎంచుకున్నారు. 'ఏదైనా సాధించాలనుకుంటే మనసులో గట్టిగా సంకల్పించుకుంటే సరిపోతుంది' అనే మాట జయప్రద విషయంలో నిజమైంది. గొప్ప ఫ్లూటిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలనేది ఆమె లక్ష్యం. అందుకు అనుక్షణం శ్రమించారు. కఠోర సాధన చేశారు. వందలాది ప్రదర్శనలిచ్చారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఓసారి టెలివిజన్‌లో జయప్రద వేణుగానాన్ని తిలకించారు, ఆలకించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా జయప్రదను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. కచేరీ పెట్టించారు. 'ఎప్పటికైనా నువ్వు గొప్ప వేణుగాన విద్వాంసురాలివి అవుతావు' అంటూ ప్రశంసించారు.

**సినిమాల్లోకి..** దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'ఓం నమో వేంకటేశాయ' సినిమా ద్వారా జయప్రద వెండి తెర ఫ్లూటిస్ట్‌గా పరిచయం అయ్యారు. ఆ తర్వాత మరిన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. 'బాహుబలి-2', 'వకీల్‌సాబ్' వంటి పెద్ద సినిమాలకూ పనిచేశారు. త్వరలోనే, సంగీత దర్శకుడు కోటి నేతృత్వంలో ఓ ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు. తన వేణుగాన ప్రస్థానంలో జయప్రద ఎన్నో రికార్డులు సాధించారు. ఆమె ఇరవై రకాల ఫ్లూట్స్ వాయించగలరు. స్వరాల నాణ్యత వేణువు పైనే ఆధార పడుతుంది. కాబట్టే అస్సాం, బొంబై, చెన్నై, బెంగళూరు నుంచి వేణువులు తెప్పించుకుంటారు. అన్నమయ్య లక్ష గళార్చన కార్యక్ర మానికి గానూ.. ప్రపంచ రికార్డు నమోదు చేశారు. భారత సాంస్కృతి క శాఖ నుంచి నేషనల్ ఫెలోషిప్ కూడా అందుకున్నారు. కంచి పీఠం, శ్రీశైలం, గురువాయూర్, యాదాద్రి, వేములవాడ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆస్థాన విద్వాంసురాలుగానూ ఉన్నారు జయప్రద.

**ప్రపంచ దేశాల్లో..** చదువుకునే రోజుల్లో ప్రపంచ పటంలో వివిధ దేశాల పేర్లు చూసి 'భూమి మీద ఇన్ని దేశాలున్నాయా? వీలైతే అన్నీ చుట్టేయాలి' అనుకునేవారు జయప్రద. ఆ కోరిక ఇప్పుడు నెరవేరింది. రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. వేల కచేరీలు చేసినా.. ప్రతి కచేరీని తొలి ప్రదర్శనగానే భావిస్తారు. అంతే శ్రద్ధగా శ్రోతల్ని అలరిస్తారు. కొన్నివేల కరతాళ ధ్వనులు ఆమె వేణుగాన ప్రతిభకు సాక్ష్యాలుగా నిలిచాయి. తన దగ్గరికి వచ్చేవారికి ఆమె చెప్పే మాట ఒకటే.. 'వేణుగానాన్ని నేర్చుకోవాలనుకుంటే, ముందుగా ఆ కళను ప్రేమించడం మొదలుపెట్టండి. ఉపాధిలా కాకుండా ఒక ఉద్యమంలా స్వీకరించండి. సాధన చేస్తూనే ఉండండి'.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్

రాతి యుగం నగలు నయా ట్రెండ్ నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి

నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి. నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి.

చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటే పచ్చ, కెంపు, ట్యాంజనైట్‌లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగుళీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి.

దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మోడళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.



# చట్టసభలో.. పట్టం




తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి.

పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ూ% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది 2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోనీ. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే! ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు.

# వినూత్న.. సృష్టికర్త!



నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. చదువుకునే రోజుల్లోనే పర్యావరణానికి హాని కలిగించని నగలు తయారు చేయాలనే ఆలోచన వచ్చింది సృష్టి ఘనావత్‌కు. అలా, దేశంలోనే మొదటి బయోజువెలరీ బ్రాండ్ స్థాపకురాలైంది. '..అది కూడా సహజ సిద్ధంగా దొరికేవి, ఎంత సేకరించినా తరిగిపోని వాటితోనే నగలు తయారు చేయాలని సంకల్పించాను. అందుకే నా మనసు పూలు, పండ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాల్లాంటి వాటి మీదికి పోయింది. వీటిని నగల్లో ఎలా ఇమడ్చాలనే కోణంలో చాలా కసరత్తు చేశాను. ఇది ఆరంచెల ప్రక్రియ. చివరి దశలో..



ఎక్కువకాలం మన్నేలా కోటింగ్ ఇస్తాం. చివరగా ఇరవై నాలుగు క్యారెట్ల బంగారంతో పూత పూస్తాం. ఫినిషింగ్ తర్వాత అచ్చుమైన బంగారు ఆభరణాల్లానే అనిపిస్తాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101